ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అభిషేక్ బోయినపల్లికి మధ్యంతర బెయిల్

మన తెలంగాణ/హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అభిషేక్ బోయినపల్లికి సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్యంతో ఉన్న అభిషేక్ భార్యకు చికిత్స చేయించేందుకు బెయిల్ మంజూరు చేసిన సర్వోన్నత న్యాయస్థానం, తదుపరి విచారణ ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది. బెయిల్ నిబంధనలను ట్రయల్ కోర్టు ఇస్తుందని వెల్లడించింది. పాస్‌పోర్టు సరెండర్ చేయాలని అభిషేక్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలాగే అతడు హైదరాబాద్ వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో 2022 నవంబర్ 13వ తేదీన అభిషేక్ బోయినపల్లి అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. 19 నెలలుగా జైలులో ఉన్న అతడికి తాజాగా సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో వంద కోట్ల ముడుపులు చేతులు మారాయని, వాటి పంపిణీలో బోయినపల్లి అభిషేక్ కీలక పాత్రధారి అని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఇడి) గతంలోనే తేల్చేసింది. దక్షిణాది సిండికేట్ నుంచి వచ్చిన మొత్తాన్ని సమకూర్చడంలో, పంపిణీకి ప్రణాళిక వేసిన వారిలో విజయ్‌నాయర్ కీలకమని పేర్కొన్న ఇడి, ఆ మొత్తంలో అభిషేక్ రూ.30 కోట్లు హవాలా రూపంలో తీసుకు రాగా, మిగతా సొమ్మును ఢిల్లీలో సర్దుబాటు చేశారని వెల్లడించింది. అభిషేక్ వ్యాపారాలకు సంబంధించి సిబిఐ, ఇడి ఇప్పటికే సమాచారం సేకరించాయి. ఆయనకు పలు సంస్థల్లో భాగస్వామ్యం ఉందని నిర్ధారించాయి. ఈ సంస్థలకు ఆడిటింగ్ నిర్వహిస్తున్న గోరంట్ల అసోసియేట్స్‌లోనూ అప్పట్లో సోదాలు నిర్వహించారు. మరోవైపు ఈ కేసులో నిందితుడిగా ఉన్న రామచంద్ర పిళ్లైకి రాష్ట్రానికి చెందిన అనేక మంది ప్రముఖులతో వ్యాపార భాగస్వామ్యం ఉందని, అతని తరఫున అభిషేక్ కీలకపాత్ర పోషించాడని బయటపడింది. దక్షిణాదికి చెందిన అనేక మద్యం సంస్థలకు మధ్యవర్తిగా వ్యవహరించి ముడుపులు కూడగట్టారని ఇడి వెల్లడించింది. మరోవైపు ఇదే కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను ఇడి అరెస్ట్ చేసింది ఆమెను 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరగా, 7 రోజుల కస్టడీకి రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. ఈ నెల 23న తిరిగి కోర్టులో ప్రవేశపెట్టాలని న్యాయ మూర్తి ఆదేశించారు. సౌత్ గ్రూప్‌నకు చెందిన కవిత, శరత్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాఘవ ఆప్ నేతలతో కలిసి కుట్ర పన్నారని తెలిపింది మద్యం విధానాన్ని తమకు అనుకూలంగా రూపొందించినందుకు మధ్యవర్తుల ద్వారా ఆప్ నేతలకు లంచం రూపంలో రూ.100 కోట్లు సమర్పించడం సహా, రూ.192.8 కోట్లను కవిత అక్రమంగా ఆర్జించినట్లు ఇడి కస్టడీ పిటిషన్‌లో వెల్లడించింది.

ఎంపి ఎన్నికల్లో బిజెపికి 12 సీట్లు విజయం ఖాయం

బిజెపి నేత ఈటల రాజేందర్

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి 12 సీట్లలో విజయం సాధిస్తుందని, ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన పథకాలు మరోసారి గెలిపిస్తాయని మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం తన జన్మదినం సందర్భంగా నియోజకవర్గం బిజెపి మేనిఫెస్టోను మోడీ గ్యారంటీ, ఈటల ష్యూరిటీ పేరుతో విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార వివరాలు, బిజెపి పథకాలతో పొందుపరిచిన క్యూఆర్ కోడ్‌ను విడుదల చేశారు. శామీర్ పేట తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వేలాదిగా తరలివచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, అభిమానులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మే 13న దేశవ్యాప్తంగా ఎన్నికల్లో భాగంగా ఎన్నికల శంఖారావం మల్కాజిగిరిలో స్వయంగా ప్రధాని మోడీ ప్రారంభించారని, యావత్ తెలంగాణ మోడీ ఆలోచనతో 370 సీట్లకు పైగా బీజేపీ సొంతంగా గెలవాలనే నినాదాన్ని నిజం చేయాలని సమరశంఖం పురించారని పేర్కొన్నారు. ఆంక్షలు, ఇబ్బందులు ఉన్నప్పటికి కూడా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు లక్షలాదిగా పాల్గొన్న తీరును చూపించిన ప్రేమకు తెలంగాణ ప్రజలకు కృతజ్ఞుడిగా ఉంటానని మరుసటి రోజు జరిగిన నాగర్ కర్నూల్ సభలో, జగిత్యాల సభలో మోడీ చెప్పినట్లు తెలిపారు.

డిప్యూటేషన్లకు ప్రామాణిక ఎంపిక విధానం నిర్ణయించి అమలు చేయాలి

విద్యాశాఖకు ప్రధానోపాధ్యాయుల సంఘం విజ్ఞప్తి

మనతెలంగాణ/హైదరాబాద్ : పాఠశాల విద్యాశాఖలోని వివిధ విభాగాలలో వివిధ రాష్ట్ర స్థాయి కార్యాలయాలతో పాటు వివిధ జిల్లాల్లో జిల్లా విద్యాధికారి కార్యాలయాల్లో ఇంకా అనధికార నియామకాలు కొనసాగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం తెలిపింది. ఆ నియామకాలన్నింటినీ పున: సమీక్షించి అన్ని సంస్థల, కార్యాలయాల్లోని మానవ వనరుల సేవలకు అందరూ ఉపాధ్యాయులు, సిబ్బందికి వర్తించే విధంగా ఒక నిర్దిష్టమైన ప్రామాణిక ఎంపిక విధానాన్ని నిర్ణయించి అమలు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజు గంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం విద్యాశాఖను విజ్ఞప్తి చేశారు. వ్యక్తి అవసరాన్ని బట్టి కాకుండా వ్యవస్థ అవసరాలను బట్టి నియామకాలు, డిప్యూటేషన్లు, ఆన్ డ్యూటీ లేదా ఫారిన్ సర్వీస్ తదితరాలు నిర్ణయించడాలని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అత్యున్నత స్థాయి విద్యాసంస్థలైన సైట్, ఒపెన్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, బాల భవన్, డిజిఇ, సమగ్ర శిక్ష, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తదితర విద్యాసంస్థలు, కార్యాలయాలు, వివిధ జిల్లాల్లో జిల్లా విద్యాధికారి కార్యాలయాల్లో నియమించిన అనధికార నియామకాలను పున:సమీక్షించాలని కోరారు. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకు ఈమెయిల్ ద్వారా వినతిపత్రం పంపించారు.

వనస్థలిపురంలో గ్యాస్ సిలిండర్ పేలుడు

తప్పిన పెను ప్రమాదం

మన తెలంగాణ/ఎల్బీనగర్: వనస్థలిపురం రైతు బజార్ సమీపంలో గ్యాస్ సిలిండర్ పేలుడుతో పెను ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న బ్రెడ్ ఆమ్లెట్‌లో బుధవారం సా యంత్రం సమయంలో గ్యాస్ సిలిండర్ పేలింది. పేలుడు శబ్దానికి స్థానికులు భయాందోళనల కు గురయ్యారు. అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. గ్యాస్ సిలిండర్ పేలిన సమీపంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

మన తెలంగాణ/హైదరాబాద్ : నాంపల్లి కోర్టు బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. ఏడేళ్ల బాలికపై అఘాయిత్యానికి యత్నించిన నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 వేల రూపాయల జరిమానా విధిస్తూ 12వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి అనిత తీర్పునివ్వటం జరిగింది. బాధితురాలికి రూ.4 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే 2021, నవంబర్ 21న సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసముంటున్న ఏడేళ్ల బాలిక తన ఇంటి యాజమాని ఇంట్లో టివి చూస్తుండగా పొరుగునే ఉంటున్న గాలి తరుణ్ (20) చిన్నారి వద్దకు వెళ్లాడు. తన వెంట వస్తే మ్యాజిక్ చూపిస్తానని బాలికను పిలిచాడు. వెంట రావటానికి ఆమె నిరాకరించినా బలవంతంగా అక్కడి నుంచి తీసుకెళ్లి అఘాయిత్యానికి చేసేందుకు యత్నించాడు. అదే సమయంలో ఇంటి యజమాని కుమారుడు రాకేశ్ అటుగా వచ్చి బాలికను రక్షించాడు. ఈ మేరకు బాధితురాలి తల్లి ఫిర్యాదు చేయగా సైఫాబాద్ ఎసిపి వేణుగోపాల్‌రెడ్డి కేసులు నమోదు చేశారు. నిందితుడిని అరెస్ట్‌చేసి కోర్టుకు ఛార్జిషీట్ సమర్పించారు. కేసును విచారించిన జడ్జి అనిత నిందితునికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు. పకడ్బందీగా దర్యాప్తు జరిపి నిందితునికి శిక్ష పడేలా చూసిన ఎసిపి వేణుగోపాల్‌రెడ్డితో పాటు ఇతర సిబ్బందిని పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

కల్వకుంట్ల కన్నారావుకు హైకోర్టులో ఎదురుదెబ్బ

మన తెలంగాణ/హైదరాబాద్: బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్న కుమారుడు కల్వకుంట్ల కన్నారావు అలియాస్ తేజేశ్వర రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. అయి తే రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మన్నెగూడలో సర్వే నంబర్ 32/ఆర్ యూయూ లో ఉన్న రెండు ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు కన్నారావు గ్యాంగ్ ప్రయత్నించిందని ఆరోపిస్తూ ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సంగతి విదితమే.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

గడ్డిఅన్నారం బ్రాంచ్
ఇం.నెం. 16-2-740/75/112, వివి కాలనీ, గడ్డిఅన్నారం, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060

బహిరంగ ప్రకటన

లాకర్ నెం. 5A0140089 లాకర్ హోల్డర్ పేరు శ్రీ పుల్లెమ్మ శ్రీనివాసులు, పైన తెలిపిన లాకర్ హోల్డర్‌లు అయిన మీరు లాకర్ రుసుము చెల్లించడంలో విఫలమయ్యారు మరియు మీ నమోదిత చిరునామాకు బ్యాంక్ ద్వారా వివిధ నోటీసులు ఇచ్చినప్పటికీ బ్యాంక్‌ను సంప్రదించడంలో విఫలమయ్యారు. అందువలన ఈనోటీసు తేదీ నుండి 7 రోజులలోగా బ్రాంచ్‌ను సంప్రదించవలసిందిగా మరియు వెంటనే బ్యాంక్ బకాయి తిరిగి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. మీరు బకాయిలను తిరిగి చెల్లించలేదు మరియు బకాయిలను రాబట్టుకునేందుకు తరచుగా మరియు నిరంతరం మిమ్మల్ని కోరినప్పటికీ చెల్లించడంలో విఫలమయ్యారు. పర్యవసానంగా అద్దెకు తీసుకున్న లాకర్‌పై ఉన్న హక్కులన్ని రద్దు చేయబడును. మరియు వెంటనే మీకు కేటాయించిన లాకర్‌ను తిరిగి స్వాధీనము చేసుకొను హక్కు బ్యాంక్ కలిగియుంది. తిరిగి స్వాధీనము చేసుకునే సదరు హక్కును వినియోగించుకొనుచూ, బ్యాంక్ మీ సదరు లాకర్‌ను తిరిగి స్వాధీనము చేసుకుంటుంది. మరియు తేది: 11.04.2024న 11.00 గం.లకు మీ ఖర్చులు మరియు పర్యవసానాలపై సదరు లాకర్‌ను తెరవాలని నిర్ణయించింది. ఈ నోటీసు తేది నుండి 15 రోజులలోగా వెంటనే బకాయిలను తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది. ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 15 రోజులలోగా లాకర్ బకాయిలను చెల్లించి ఆర్టికల్స్‌ను తీసుకొనడంలో మీరు విఫలమైనట్లయితే, పైన తెలిపిన బకాయిలు మరియు లాకర్ తెరిచేందుకు అయిన ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో సహా వసూలు చేసేందుకు అవసరమైన విధంగా మీ లాకర్ యూనిట్లలో లభ్యమయ్యే ఆర్టికల్స్/ఆస్తుల భాగాన్ని బ్యాంక్ అమ్మకానికి ఉంచుతుంది. తదుపరి వేలము అమ్మకము పూర్తి అయిన తరువాత మిగిలిన ఆర్టికల్స్ ఏవైనా ఉంటే వాటిని ఇప్పుడు మీరు చెల్లించవలసివున్న ప్రస్తుత అద్దెకు రెండింతలుగా వార్షిక అద్దె నిమిత్తం సురక్షితమైన ప్రదేశంలో ఉంచుతుంది.

బ్రాంచ్ మేనేజర్/ అధీకృత సంతకందారు

IBC, 2016 క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన

బ్యాంక్రప్టసీ ప్రక్రియలో శ్రీ భాగవతుల వెంకట రమణ

బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా : ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500081, తెలంగాణ

బ్యాంక్రప్టసీ ప్రక్రియలో శ్రీ భాగవతుల వెంకట రమణ యొక్క ఈ దిగువ పేర్కొన్న బ్యాంక్రప్టసీ ట్రస్ట్‌లో భాగమైన షేర్లను దిగువ పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారము "ఎక్కడ ఉంది అక్కడే", "ఎలా ఉంది అలాగే", "ఏది ఉందో అదే" మరియు "సహాయం లేకుండా" పద్ధతిలో ఇ-వేలం ప్రక్రియలో విక్రయించబడునని తెలియజేయమైనది.

లాట్ నెం.	ఆస్తి వివరము	రిజర్వుధర (రూ.లలో)	బయానా (రూ.లలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ.)
1	M/s.స్ట్రాబస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క 7,14,400 ఈక్విటీ షేర్లు వ్యక్తిగత హామీదారు శ్రీ భాగవతుల వెంకట రమణ కలిగి ఉన్నాయి	రూ. 27.45 లక్షలు	రూ. 2.74 లక్షలు	రూ. 5 లక్షలు

అర్హత పత్రాల సమర్పణకు చివరి తేది : 02-04-2024
అర్హత పొందిన బిడ్డర్‌లను తెలియజేయడానికి తేది : 04-04-2024
బయానాకు చివరి తేది : 06-04-2024
ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం : 07-04-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు

1. ఆసక్తిగల దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం, బిడ్ ఫారమ్, అర్హత ప్రమాణాలు, బిడ్డర్ల ద్వారా డిక్లరేషన్, బయానా మొదలైన వాటి యొక్క నిబంధనలు మరియు షరతులతో సంబంధిత ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రాన్ని https://bankauctions.in నందు చూడవచ్చు లేదా ఈమెయిల్: pg.vmcsystemsltd@gmail.com ద్వారా పొందవచ్చు
2. బిడ్ సంబంధిత పత్రాలు నిర్దేశించిన ఫార్మాట్లలో ఇ-మెయిల్ ద్వారా సమర్పించబడతాయి, ఆ తర్వాత అసలైనవి అందించబడతాయి.
3. బయానా డిపాజిట్ చేసిన ఆసక్తిగల దరఖాస్తుదారుడు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో సహాయానికి pg.vmcsystemsltd@gmail.com లేదా prakash@bankauctions.in వద్ద ఇమెయిల్ ద్వారా బ్యాంక్రప్టసీ ట్రస్టీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చును.

తేది : 21.03.2024 సం/- దొమ్మేటి సూర్యరామకృష్ణ సాయిబాబా, బ్యాంక్రప్టసీ ట్రస్టీ
ప్రదేశము : హైదరాబాద్ IBBI Reg. No: IBBI/IPA-003/IP-N00165/2018-2019/12106

యూనియన్ బ్యాంక్ Union Bank of India

ప్రకాశంనగర్ బ్రాంచ్,
నం. 1-10-1-8, ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ మెయిన్ రోడ్డు, బేగంపేట రోడ్డు, ప్రకాష్‌నగర్, హైదరాబాద్-500016.

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువవారికి: 1) శ్రీమతి రామెడి వనితా రెడ్డి, ఫ్లాట్ నం. 503, 5వ అంతస్తు, "షాలిన రెసిడెన్సీ" డోర్.నం. 12-5-33/1 & 12-5-33/1ఎ, ఫ్లాట్ నం. 16ఎ/1, విజయపురి సౌత్ లాలాగూడ, తార్నాక, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500017. 1(ఎ) శ్రీ రామెడి వెంకట రాం రెడ్డి, ఫ్లాట్ నం. 503, 5వ అంతస్తు, "షాలిన రెసిడెన్సీ" డి.నం. 12-5-33/1 & 12-5-33/1ఎ, ఫ్లాట్ నం. 16ఎ/1, విజయపురి సౌత్ లాలాగూడ, తార్నాక, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500017. హామీదారు/లు: 2) శ్రీ కాముని రమేష్, తండ్రి కాముని భూమయ్య, ఇ.నం. 4-7-9/101/1, ఇందిరా నగర్, నాచారం, హైదరాబాద్, తెలంగాణ-500080.
డియర్ సర్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకాశంనగర్ బ్రాంచ్, అధీకృత అధికారి/నాచే మీ ఆఖరిగా తెలిపిన చిరునామాలకు మీ రుణఖాతా/లలకు సంబంధించి బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ నోటీసు తేది: 01.03.2024న పంపగా అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. కావున ఈ దినపత్రిక ద్వారా సదరు డిమాండ్ నోటీసులను విషయములను ప్రచురించడమైనది.
మీ ద్వారా సదరు క్రెడిట్ సదుపాయములు/రుణసదుపాయములకు సంబంధించి మీ ఖాతాను తేది: 27.02.2024న ఎన్‌పిఎగా వర్గీకరించడమైనది. బ్యాంకు పేరున సెక్యూరిటీ కల్పిస్తూ పొందిన సదుపాయముల సమయములో మీరు రుణపత్రములను అమలు పరచినారు. సదరు క్రెడిట్ సదుపాయములు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి:
క్రెడిట్ సదుపాయములపై తేది: 30.01.2024 నాటికి మీ నుండి రావలసిన బకాయి మొత్తం రూ. 15,74,591.38.
సెక్యూర్డ్ ఆస్తులు : తెలంగాణ-500017, హైదరాబాద్, సికింద్రాబాద్, తార్నాక, సౌత్ లాలాగూడ, విజయపురి, ఫ్లాట్ నం. 16ఎ/1లో డోర్ నం. 12-5-33/1 & 12-5-33/1ఎ, ఆవరణములో గల "షాలిన రెసిడెన్సీ"లో 5వ అంతస్తులో 30 చ.గ.ల అవిభాజ్య వాటాతోపాటు 1225 చ.అ.ల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. 503 యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: బాదం అపార్టుమెంట్‌కు వెళ్లు రోడ్డు ఫెన్సింగ్, (పొరుగు వారి ఆస్తి), దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: సత్యోదయ ఆశ్రమం, పడమర: కారిడార్.
కావున మీలో నం. 1 మరియు నం. 1ఎ రుణగ్రహీతలుగా పైన తెలిపిన నోటీసులోని బకాయి మొత్తములను అనగా **రూ. 15,74,591.38.** + తదుపరి వడ్డీ మరియు చార్జీలతో ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో సెక్యూర్డ్ క్రెడిటార్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవైన హక్కులను వినియోగించుకొనెదరు. కావున బ్యాంకు వారి ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఎటువంటి బదిలీలు చేయకూడదని సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద నిషేధించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మల్లంపేట్ బ్రాంచ్, సర్వే నెం.275, 276, 289, బివిఆర్ కాంప్లెక్స్, ప్రక్కన, మల్లంపేట్ మెయిన్ రోడ్, మల్లంపేట్, హైదరాబాద్- 500090.

అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/ 8(6)

దిగువవారికి,
రుణగ్రహీత: శ్రీమతి నిషా అంజుమ్, ఫ్లాట్ నెం.302, మూడవ అంతస్తు, హ్యాపీ హోమ్స్ మెరిడియన్, ఫ్లాట్ నెం.33, ఉప్పర్‌పల్లి గ్రామం, రాజేంద్రనగర్, హైదరాబాద్- 500052.
సహ-రుణగ్రహీత: శ్రీ మహ్మద్ ఐజాజ్ మొహియుద్దీన్, ఫ్లాట్ నెం.302, మూడవ అంతస్తు, హ్యాపీ హోమ్స్ మెరిడియన్, ఫ్లాట్ నెం.33, ఉప్పర్‌పల్లి గ్రామం, రాజేంద్రనగర్, హైదరాబాద్, పిన్‌కోడ్ - 500052.
సర్/మేడమ్
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీమతి నిషా అంజుమ్ (ఆస్తి యజమానిని పేరు వ్రాయండి)కు చెందిన ఆస్తి అమ్మకము.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మల్లంపేట్ బ్రాంచ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్, తేది: 09.11.2023తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6/8తో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను తేది: 14.02.2024న స్వాధీనం చేసుకోవడమైనది. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముకుని తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును. **స్పష్టీకరణము: ఇంటర్నల్** ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువు లోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

షెడ్యూల్ ఆస్తి:
రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, ఉప్పర్‌పల్లి, పిల్లర్ నెం.213, రైరీ ఫార్మ్ దగ్గర, సర్వే నెం. 39, 40, 41 & 44 భాగము, ఫ్లాట్ నెం.33, ఇం.నెం. 2-6-5/33, హ్యాపీ హోమ్స్ మెరిడియన్, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.302. ఉత్తరం: ఖాళీ ప్రదేశం, ఆస్తి షెడ్యూల్: దక్షిణం: లిఫ్ట్, కారిడార్, స్టైయిర్‌కేస్ మరియు ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఫ్లాట్ నెం.301. (అమ్మకం ఒప్పందం ప్రకారం), మూల్యాంకనం ప్రకారం వాస్తవముగా ఖాళీ ప్రదేశం.

ప్రదేశం: మల్లంపేట్, తేది: 20.03.2024
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ Union Bank of India

సంజీవరెడ్డి నగర్ బ్రాంచ్
246/3వ మెయిన్ రోడ్డు, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్-500038.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో (రూల్ -8 (1))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ప్రస్తుత యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సంజీవరెడ్డి నగర్ బ్రాంచ్ (పూర్వపు ఆంధ్రాబ్యాంక్)** వారి అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు **తేది: 07.12.2023తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము క్రింద తెలిపిన రుణగ్రహీత / హామీదారులైన.

రుణగ్రహీత /హామీదారు	పేరు	చిరునామా
రుణగ్రహీత	1. శ్రీమతి దిరిసల పుష్ప సౌజన్య	తండ్రి సుబ్బారావు ఇం.నెం. 16-9-21/657, భగత్‌సింగ్ నగర్, విఎఎస్‌కెపిహెచ్‌బి కాలనీ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్, ఇండియా-500072.
సహ-దరఖాస్తుదారు	1. శ్రీమతి దిరిసల ఉమా మహేశ్వరి	భర్త సుబ్బారావు ఇం.నెం. 16-9-21/657, భగత్‌సింగ్ నగర్, విఎఎస్‌కెపిహెచ్‌బి కాలనీ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్, ఇండియా-500072.
కో-అప్లిగెంట్	1. శ్రీమతి దిరిసల సుబ్బారావు	ఇం.నెం. 16-9-21/657, భగత్‌సింగ్ నగర్, విఎఎస్‌కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి దగ్గర, హైదరాబాద్ ఇండియా-500072. (కో-అప్లిగెంట్)

వారిని నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 50,